

ఉత్సాహంగా జిల్లాస్థాయి కిక్ బాక్సింగ్ ఎంపికలు

మహబూబ్ నగర్ : స్పోర్ట్స్ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ మహబూబ్ నగర్ జిల్లా ఆధ్వర్యంలో ఆదివారం మహబూబ్ నగర్ గ్రామర్ స్కూల్లో జిల్లా స్థాయి కిక్ బాక్సింగ్ సెలక్షన్స్ నిర్వహించారు. ఈ సెలక్షన్ లో 40 మంది విద్యార్థులు హాజరైనట్టు స్పోర్ట్స్ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రవికుమార్ తెలిపారు. విద్యార్థులు మ్యూజికల్ ఫామ్ , పాయింట్ ఫైట్, కిక్ లైట్, లో పాల్గొంటున్నట్లు తెలిపారు. జిల్లాస్థాయిలో ఎంపికైన విద్యార్థులు వచ్చే నెల మంచిర్యాల్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీలకు వెళ్తారని తెలిపారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు జీకే కృష్ణయ్య. ప్రధాన కార్యదర్శి రవి నాయక్,సీనియర్ విద్యార్థులు నవీన్, నిఖిల్ ,జయదీప్ సింగ్, రోహిత్, యామిని పాల్గొన్నారు.

కోడ్గల్‌లో మీ సేవ కేంద్రం ప్రారంభం

జడ్చర్ల :మండల పరిధిలోని కోడ్గల్ గ్రామంలో ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన మీసేవ కేంద్రాన్ని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామంలో మీ సేవ కేంద్రాలు ఏర్పాటు చేయడం శుభసూచికమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ప్రజలు పలు ప్రభుత్వ కార్యక్రమాల గురించి జడ్చర్ల పట్టణానికి వెళ్లాల్సిన పరిస్థితి ఇక మీదట ఉండదన్నారు. మీ సేవ నిర్వాహకుడు సంజయ్ భరద్వాజ్‌ను ఆయన అభినందించారు. కార్యక్రమంలో నవీన్ రెడ్డి, ముడా డైరెక్టర్ ఇంతియాజ్ ఖాన్, మాజీ డైరెక్టర్ వెంకటేష్, ఉప సర్పంచ్ రాజలింగం, గొప్లపుర్ చేన్నయ్యా, నయ్యుం, నాగిరెడ్డి, బలు, పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ ఎరుపుమయం



- ఎర్రదండ కవాతు
- మహబూబ్‌నగర్ జిల్లాకు చేరిన సీపీఐ(ఎం) జన చైతన్య యాత్ర
- యాత్రకు అపూర్వ స్పందన
- సంఘీభావం తెలిపిన వివిధ పార్టీల నాయకులు





ఎర్రటి టీ షర్ట్, నెత్తిమీద సుత్తి కొడవలి గుర్తుతో ఉన్న టోపీ భుజాన ఎర్రజెండాను పట్టుకొని కదులుతున్న ఎర్రసైనికులను చూస్తుంటే విప్లవోద్యమానికి సమాయతం అవుతున్నట్లుగా ఉంది. మతతత్వ బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా కదిలిన ఎర్రదండు మహబూబ్‌నగర్ పురవీధుల గుండా నినాదాలతో హోరెత్తింది.ప్రజాస్వామ్యం పరిరక్షణ లౌకిక విధానాలను కాపాడుకోవడానికి ఎర్రసైన్యం కంకణం కట్టుకొని ముందుకు కదిలింది. మోడీ హటావో భారత్ కు బచావో .. రైతులు కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొస్తున్న చట్టాలను వెనక్కి తీసుకోవాలి. ఇంక్విలాబ్ జిందాబాద్ ప్రైవేటీకరణ అడ్డుకోవాలని,మనువాద విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఉద్యమాలను చేపట్టాలని సీపీఐ(ఎం) నాయకులు ర్యాలీ నిర్వహించారు. జన చైతన్య యాత్ర సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన ప్రజాస్వామికవాదులు, మహిళలు, విద్యార్థులు, యువకులు, మేధావులు,నాయకులు సంఘీభావం తెలిపారని కోరారు.

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



- యాత్రకు బ్రహ్మరథం పట్టిన ప్రజలు
- కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ఐక్యంగా తిప్పికొడదాం
- సీపీఐ(ఎం) జనచైతన్య యాత్రకు బృందం నాయకులు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి, /మహబూబ్‌నగర్

దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత మతతత్వ శక్తుల అగడాలు పెరిగిపోయాయి. మనుదర్మ శాస్త్ర ముసుగులో భారత రాజ్యాంగాన్ని హిందు మతోన్మాదులకు అనుకూలంగా మారుస్తున్నారు. ప్రశ్నించే గొంతులను కేసుల పేరుతో వేధిస్తూ జైలుపాలు చేస్తున్నారని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ తెలిపారు. ఆదివారం నంచెర్ల గెట్ వద్ద పాలమూరు జిల్లాలోకి జనచైతన్య యాత్ర ప్రవేశించింది. ఈ సందర్భంగా రాష్ట్ర సీపీఎం బృందానికి జిల్లా కమిటీ అపూర్వ స్వాగతం పలికింది. సాయంత్రం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ టౌన్ హాల్ ఎదుట జరిగిన బహిరంగ సభకు పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రాములు అధ్యతక్ష వహించారు.ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ, సాగర్ మాట్లాడుతూ దేశంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి అమలు చేయలేదని ఆయన అన్నారు. మొదటి రెండో సారి ఎన్నికల ముందు నల్ల ధనాన్ని వెలికితీసి ప్రతి కుటుంబానికి రూపాయలు 15 లక్షలు జన్ ధన్ ఖాతాలో వేస్తానని చెప్పిన మోదీ హామీ అమలు చేయకపోగా లక్షల కోట్ల డబ్బులు అదానీ, అంబానీలకు కట్టబెట్టాడని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు మహర్దశ వస్తుందన్న మోదీ నల్లచట్టాలను తెచ్చి రైతులను రోడ్డున పడేసి వ్యవసాయరంగాన్ని కార్పొరేటీకరణ చేసేందుకు యత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. 2022 నాటికీ ప్రతి కుటుంబానికి పక్క ఇళ్ల నిర్మించి ఇస్తామన్న మోదీ మాటాలు నీటి మూటలుగా మిగిలాయన్నారు. ఏడు సంవత్సరాలు క్రితం నాలుగు వందలు ఉన్న గ్యాస్ ధర 1200 వందలకు దాటిందని, 50 రూపాయలు, పెట్రోల్, గ్యాస్ వందరూపాయలు పెంచి సామన్యుల నడ్డి విరిచారన్నారు.బీజేపీ మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా సీపీఎం పార్టీ చేపట్టిన జనచైతన్య యాత్రంలో వస్తున్న స్పందన చూస్తుంటే తెలంగాణలో మతరాజకీయాలకు స్థానం లేదని అర్థమవుతుందన్నారు. ఈ జనచైతన్యయాత్రకు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ కొరమోని నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న మాట్లాడుతూ.. బీజేపీ మతరాజకీయాలకు అడ్డుకొని కేసీఆర్ నాయకత్వంలో ఈ జిల్లాను మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. సీపీఎం చేపట్టిన జనచైతన్య యాత్రకు తమ పార్టీ సంపూర్ణ మద్దతూ ఉంటుందన్నారు. సీపీఐ జిల్లాకార్యవర్గసభ్యులు పీ. సురేశ్ మద్దతు ప్రకటించారు.ఈ యాత్రలో పార్టీ రాష్ట్ర నాయకురాలు, రమ, రమణ, ఆర్, వెంకట్‌రాములు, ధర్మానాయక్, విజయ్ ఉన్నారు. ఈ సభలో పార్టీ సీనియర్ నాయకులు కె. గోపాల్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి, చంద్రకాంత్, పద్మ, నాయకులు ప్రశాంత్, రాజ్‌కుమార్, భరత్, విష్ణు, కురుమూర్తి,దీప్లానాయక్,జగన్,కడియాల మోహన్ పద్మ ,కుర్మయ్య, సత్యం, ప్రవీణ్,సత్తయ్య, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్ : కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను ప్రజలకు తెలియజేసి చైతన్య పరిచేందుకు సీపీఐ(ఎం) చేపట్టిన జన చైతన్య యాత్ర వికారాబాద్ జిల్లా నుంచి ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలానికి చేరుకుంది. ఈ యాత్రకు ప్రజల నుంచి భారీ స్పందన లభించింది. జన చైతన్య యాత్రలో పాల్గొన్న నాయకులకు జిల్లా సీపీఐ(ఎం) నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నంచర్ల గేట్ లో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాన్ వెస్లీ.. మాట్లాడుతూ దేశంలో అధికారంలో ఉన్నటువంటి బిజెపి ప్రజా వ్యతిరేకమైనటువంటి విధానాలను వ్యతిరేకిస్తూ ఈ ప్రభుత్వం గద్దెని దింపాల్సిన అవసరం ఉన్నది. బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే ఇప్పటికీ వాగ్దానం చేసిన వంటి అమలు జరగలేదు అమలు చేయకుండా వ్యతిరేకమైన పార్టీలను ప్రతిపక్షాలను దెబ్బతీసే విధంగా పని చేస్తుందన్నారు.ఈ యాత్ర మహమ్మదాబాద్ చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు.అనంతరం రాష్ట్ర నాయకులు విజయ్..మాట్లాడుతూ బీజేపీ దేశంలో అధికారంలోకి రాకముందు అకౌంట్లో 15 లక్షలు వేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చినంక ఎనిమిది సంవత్సరాలౌతున్న ఇప్పటికీ ఒక్కరికి అకౌంట్లో డబ్బులు వేయలేదని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో ఈరోజు బిజెపి పార్టీ అధికారంలోకి రావాలని తవన పడుతుంది కానీ తెలంగాణలో అధికారంలోకి రావాలంటే 450 రూపాయలకు గ్యాస్ ధర తగ్గించి అధికారంలోకి రావాలని బీజేపీ పార్టీకి తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాగర్, రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్, రాష్ట్ర కమిటీ సభ్యులు రమణ, రమ, అరుణ జ్యోతి, వెంకట్ రాములు, జిల్లా కార్యదర్శి రాములు, జిల్లా నాయకులు గుండాల నరసింహులు, లక్ష్మయ్య, ప్రశాంత్, భరత్, రాజు పాల్గొన్నారు.

హన్వాడ : కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిదేండ్లు కావస్తున్న కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తూ పేదల నడ్డి విరుస్తుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో బస్సు జన చైతన్య యాత్ర మండల కేంద్రం చేరుకుంది మండలంలో ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ 60 ఏండ్లు కాంగ్రెస్ పరిపాలనలో 60 రూపాయల పెట్రోల్ 50 రూపాయల డీజిల్ ఉంటే నేడు వంద రూపాయలు పెట్రోలు 90 రూపాయల డీజిల్ రేట్లు పెరిగి సామాన్య ప్రజలపై భారం పడుతుందన్నారు.కాంగ్రెస్ పరిపాలనలో పేదరికం 22 ఓట్లు ఉంటే బీజేపీ ప్రభుత్వంలో 52 కోట్లకు పైగా పెరిగిందన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు సాగర్, రమ, అరుణ జ్యోతి, రమణ, రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ ,ఆర్ వెంకట రాములు, విజయ్, జిల్లా కార్యదర్శి ఏ రాములు, జిల్లా నాయకులు ఏ లక్ష్మయ్య, మండల నాయకులు టంకర రాములు, ఏం రాములు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.







ముదిరాజ్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా బెస్త యాదయ్య



హన్వాడ : హైదరాబాదులో జరిగిన ముదిరాజ్ ఉమ్మడి జిల్లా సమా వేశంలో హన్వాడ మండలం ఇబ్రహీంబాద్ గ్రామానికి చెందిన మత్స్య సహ కార సంఘం అధ్యక్షులు బెస్త యాదయ్యను జిల్లా కార్యనిర్వాక కార్యదర్శిగా ఎంపీ బండ ప్రకాష్ అధ్యక్షతన ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా బెస్త యాదయ్య మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్యులు వి. శ్రీనివాస్ గౌడ్ ఆశీస్సులతో ముదిరాజ్ ఉమ్మడి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎంపిక చేయడం సంతోషకరమని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ గౌడ్ కు ఎంపీ బండ ప్రకాష్‌కి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పిట్టల మురళి



జడ్చర్ల : ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా జడ్చర్ల పట్టణానికి చెందిన టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పిట్టల మురళి నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు బండ ప్రకాష్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆదివారం హైదరాబాద్లోని ముదిరాజ్ సంఘం రాష్ట్ర స్థాయి సమావేశంలో పిట్టల మురళి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమి స్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియామక పత్రాన్ని ఆయనకు అందజేశారు.

మాన్ కి బాత్ ప్రజల సమస్యల పరిష్కారానికి దిక్సూచి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

భారత ప్రధానమంత్రి ప్రతి సోమవారం నిర్వహించే మాన్ కి బాత్ కార్యక్రమంలో ప్రజల సమస్యల పరిష్కారం జరుగుతుందని బీజేపీ రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్ అన్నారు. సోమవారం కేంద్రంలోని దొడ్లోనిపల్లి వార్డ్ లోని 79వ బూత్ నంబర్లో వార్డ్ అధ్యక్షుడు అశోక్, బూత్ అధ్యక్షుడు లక్ష్మణ్ ఏర్పాటు కార్యక్రమాన్ని వీక్షించారు.ఈ సందర్భంగా మాన్ కి బాత్ ద్వారా ఈ 99వ ఎపిసోడ్ లో స్వేచ్ఛా స్వర్ణయుగాన్ని జరుపుకుంటున్నప్పుడు, కొత్త తీర్మానాలతో ముందుకు సాగుతున్నప్పుడు, వందో (100వ) 'మన్ కీ బాత్' గురించి ప్రజల సలహాలు మరియు ఆలోచనలను తెలుసుకోవాలని తెలిపారు. నరేంద్రమోదీ గారి యాప్ ద్వారా కానీ లేదా 1800-11-7800 ఈ నెంబర్ కి డయల్ చేసి తెలపాలని కోరారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ -మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలో లయోలా జూనియర్ కళాశాలలో చదివిన 2008 -10 బ్యాచ్ పూర్వ విద్యా ర్థుల ఆత్మీయ సమ్మేళనం ఆది వారం నిర్వహించారు. అనంతరం ఎను గొండలోని అనాథ శరణా లయంలో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ నోట్ బుక్స్ పెన్స్ స్కేలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పూర్వ విద్యార్థులకు చదువు చెప్పిన తమ గురువు విజేత వెంకట్ రెడ్డిని ఆహ్వానించి తమ గురువు చేతులమీదుగా విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా విజేత వెంకట్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సమస్యలు కూడా మనం చూసి భయపడే స్థాయికి రావాలి ప్రతి సమస్యకు ఏదో ఒక పరిష్కారం ఉంటుందన్నారు. కావున విద్యార్థులు అందరూ కూడా పాజిటివ్ దృక్పథంతో ముందుకు వెళ్లి జీవితంలో ఒక సెలబ్రిటీగా మారాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు భాను, ఆనంద్, నిఖిల్, భూపాల్ , దూద్‌వలి, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కరాటే విద్యార్థులకు ఆత్మవిశ్వాసం ఎక్కువ



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

కరాటే నేర్చుకున్న విద్యార్థులకు శరీర దేహదారుర్యం పెరుగుదల, ఆత్మ విశ్వాసం ఎక్కువగా ఉంటుందని మాస్టర్ జి కృష్ణయ్య అన్నారు. ఆదివారం మహబూబ్‌నగర్ రూరల్ మండలంలోని కోడూరు గ్రామంలో విద్యార్థులకు బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్టర్ మాట్లాడుతూ చదువుకుంటున్న ప్రతి విద్యార్థి తప్పక కరాటే నేర్చుకోవాలని వారు తెలిపారు. ఈ విద్య ద్వారా విద్యార్థుల మానసిక పెరుగుదల వేగంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఇన్స్ట్రక్టర్ నాగరాజు వెంకటస్వామి గోపానపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

28న మహాధర్నా

మహబూబ్ నగర్ : ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని మార్చి 28 హైదరాబాదులో జరిగే మహాదారులను జయప్రదం చేయాలని యూఎస్పీసీ జిల్లా స్టీరింగ్ కమిటీ నాయకులు , ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యు.ఎస్.పి.సి) జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎస్.వెంకటేష్, కె.రవికుమార్, ఆదిత్య, ఎస్.వెంకటేశ్వర్లు,మహమూద్,నవీన్ ఒక ప్రకటనలో ఆదివారం తెలిపారు. నెల మొదటి తేదీన వేతనాలు ఇవ్వాలని తెలిపారు. కుబెర్ లో పెండింగ్ లో ఉన్న బిల్లులన్నింటినీ మార్చి 31 లోపు క్లియర్ చేయాలని,ఎయిడెడ్ టీచర్ల వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మార్చి 28 న హైదరాబాద్ లోని ధర్నా చౌక్ లో యూఎస్పీసీ నిర్వహించే మహా ధర్నాలో మహబూబ్ నగర్ జిల్లా నుండి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

వనపర్తిని దేశంలో అగ్రస్థానంలో నిలబెడతా : మంత్రి

నవతెలంగాణ - వనపర్తిరూరల్

వ్యవసాయ రంగం లో వనపర్తి ని అగ్రస్థానంలో నలబెడతానని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వనపర్తి జిల్లా పరిధిలోని రాజపెట దగ్గర గల తెలంగాణ భవన్ లో అత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ తొమ్మిదేళ్ల క్రితం ఈ ప్రాంతంలో కృష్ణ నీళ్లతో ఒక్క ఎకరా సాగుకాలేదని అటువంటి భూమిని నేడు కళ్లముందు లక్ష ఎకరాలలో పంటపొలాలు సాగవు తున్నాయని మహారాష్ట్రలో మాజీ ముఖ్యమంత్రి శరద్ పవార్ రైతుల కోసం రైతు సహకార సంఘాలతో సహకార చక్కెర కార్మాగారాలు పెట్టించి సాధించిన విజయాలే నాకు ఆదర్శమని, రాబోయేకాలంలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ఏర్పాటే లక్ష్యంగా పనిచేస్తాంగా పనిచెస్తానని మూడోసారి రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీకి అధికారం ఖాయమన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు, ఇవ్వని హామీలు అమలుచేశామన్నారు. రైతుల కోసం నిరంతరం శ్రమిస్తున్నాం వనపర్తి నియోజకవర్గంలో 70,345 మంది బీఆర్ఎస్ సభ్యత్వం పొందిన కార్యకర్తలు ఉన్నారనీ రాష్ట్రంలో 65 లక్షల మందికి రైతుబంధు .. వనపర్తి నియోజకవర్గంలో 70 వేల మందికి రైతుబంధు నియోజకవర్గంలో 46 వేల మందికి ఆసరా ఫించన్లు నియోజకవర్గంలో 13 వేల మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశామన్నారు. గత వానాకాలంలో 98 వేల ఎకరాలలో వరి పంట సాగుచేశారని యాసంగిలో దాదాపు 50 నుండి 60 వేల ఎకరాలలో వరి సాగిందని లబ్దిదారులు, ప్రజలందరూ బిఆర్ఎస్ వైపే ఉన్నారని వారి ఆశీస్సులు మనకు పై అండగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్, మంత్రి నిరంజన్ రెడ్డి గారి సతీమణి సింగిరెడ్డి వాసంతి తదితరులు ఉన్నారు.

బాలురకు మంచాలు వితరణ

నవ తెలంగాణ - కందనూలు

జ్ఞాన వికాస భారతి క్రీడా సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ నాగర్ కర్నూలు వారి ఆధ్వర్యంలో ఆదివారం కొల్లాపూర్ చౌరస్తాలోని జ్ఞాన సరస్వతి దేవాలయం నందు నిర్వహిస్తున్న బాల కళ్యాణ ఆశ్రమం పిల్లలకు సేవర్థం మూడు మంచాలు వితరణ చేసినట్లు సంస్థ అధ్యక్షులు డాక్టర్ ఏ శ్రీనివాసులు తెలిపారు.దాతలు మహేష్ సరళ మంచాలను విద్యార్థులకు సంస్థ ఆధ్వర్యంలో ఆశ్రమ అధ్యక్షులు దొడ్ల నారాయణరెడ్డికి అందచేశారు. వీటి విలువ 15 వేల రూపాయలు ఉంటుందన్నారు. అనాథ పిల్లలకు సేవ చేయడం మహా భాగ్యమని, పుణ్యకార్యమన్నారు. ఈ కార్యక్రమంలో సోమ ప్రగతి, గన్నోజు సుధారాణి , బ్రహ్మచారి, ఉమాదేవి,చిన్నయ్య విద్యార్థులకు పండ్ల పంపిణీ చేశారు. వికాస భారతి సంస్థ సభ్యులు, ఆశ్రమ విద్యార్థులు పాల్గొన్నారు.





ఆడపిల్లలకు అండగా 'కళ్యాణ లక్ష్మీ'



పెబ్బేరు : ఆడపిల్లలకు అండగా కళ్యాణ లక్ష్మి అని , ఆరోగ్య చికిత్సల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి హార్దిక భరోసానిస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఆదివారం శాదిముబారక్ కళ్యాణలక్ష్మి సీఎంఆర్ చెక్కులు పంపిణీ కార్యక్రమంలో పెబ్బేరు మండలం కొత్త సూగూరు గ్రామానికి చెందిన దిగుల్ల.పరమేశ్వరమ్మ, గుడిసె.నారమ్మ, గొడుగు గంగమ్మ, దండు నాగమ్మ, గొడుగు అంజనమ్మ,పాకనాటి రాము లమ్మ, ముంత నాగేశ్వరమ్మలకు కళ్యాణ లక్ష్మి చెక్కులు , వివిధ కారణాల వలన శాస్త్ర చికిస్తలు చేయించుకున్న వారికి సర్పంచ్ మంత్రి నిరంజన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో పవన్ కుమార్, రూ.60,000లు, జనార్ధన్, రూ.15, 000లు, పక్కిరయ్య, రూ.12,000 విజయ్ భాస్కర్ రూ.15,000 లు నలుగురికి సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. లబ్ధిదారులు మంత్రికి, సర్పంచ్ జూదం వెంకటేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ - వనపర్తి : జిల్లా కేంద్రంలోని 4వ వార్డు నుంచి సూర్యవంశం మునికుమార్ ఆధ్వర్యంలో 40 మంది యువకులు రాష్ట్ర వ్యవసా య శాఖా మంత్రి సింగిరెడ్డి నిరం జన్‌రెడ్డి సమక్షంలో ఆదివారం టీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన యు వకులకు నాయకులకు వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి కండు వాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



బీజేపీ విధానాలను తిపికొట్టాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్



నవతెలంగాణ- వనపర్తి
బీజేపీ విధానాలను తిపికొట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ అన్నారు. ఆదివారం గోపాల్ పేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ, ఆర్ ఎస్ఎస్ మతోన్మాదాన్ని పోషిస్తూ, మత కలహాలు సృష్టిస్తూ.. రాజకీయ లబ్ధికోసం చూస్తున్నారన్నారు. అదేవిధంగా బీజేపీ పార్టీ బడా, బూర్జువ , భూస్వామ్య, పెట్టుబడిదారి వర్గాలకు నాయ కత్వం వహిస్తుందే.. తప్ప వేరే ప్రజలకు చేసింది ఏమీ లేదని విమర్శించారు. కార్పొరేట్లకు బడా పెట్టుబడిదారులకు వేల కోట్ల రుణమాఫీ చేసి వారికి మేలు చేసి, రాయితీలు ఇస్తున్నారు తప్ప పేదలకు చేసింది ఏమీ లేదు అన్నారు. దేశ ప్రజలపై భారాలు వేస్తూ కార్పొరేట్లు రాయితీలు ఇస్తు న్నారని విమర్శించారు. మతోన్మాదాన్ని పోషిస్తూ మతం పేరుతో ప్రజలను రెచ్చగొడుతూ అధికారంలోకి రావాలని బీజేపీ ప్రయత్నం చేస్తుందని, కార్పొరేట్లకు ప్రభుత్వ రంగ సవస్తను కట్టబెట్టి ప్రభుత్వ రంగ సవస్థలు కుదేలు చేస్తున్నారని విమర్శించారు.ఈ అంశాలను ప్రజలను చైతన్యవంతం చేయ డానికి రాష్ట్ర బస్సు జాతాలు రాష్ట్రవ్యాప్తంగా మూడు యాత్రలు నిర్వహి స్తున్నట్లు తెలి పారు. వనపర్తి జిల్లా కేంద్రానికి 28 రోజు 11 గంటలకు రాజీవ్ చౌక్ లో జ రిగే సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ సభకు సీపీఎం కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులు విజ్జు కృష్ణన్ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సభను జయప్రదం చేయాలని ప్రజలకు వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ రెడ్డి, నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.

జన చైతన్య యాత్రను జయప్రదం చేయండి

- సీపీఎం మండల కన్వీనర్ మండ్ల రాజు



పెబ్బేరు : సీపీఎం పార్టీ చేస్తున్న జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి ఎం రాజు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రం సుభాష్ చౌరస్తాలో సీపీఎం ఆధ్వర్యంలో జరుగుతున్న జన చైతన్య యాత్ర పోస్టర్లను విడుదల చేశారు.ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ బీజేపీ ప్ర భుత్వం ప్రతిపక్ష నాయకులపై పార్టీలపై కక్ష సాధింపు చర్యలకు పునుకుంటూ దేశంలో మతోన్మాద విధానాలు అమలు చేస్తుందని, నరేంద్ర మోడీ పాలనలో మత, ఉన్మాద దాడులు తీవ్రమయ్యాయని విమర్శించారు. దేశాన్ని బడా పెట్టుబడిదారులకు అమ్మేస్తున్న విధానానికి వ్యతిరేకంగా తెలం గాణ రాష్ట్రం లో జనచైతన్య యాత్ర జరుగుతుందని అన్నారు. ఈ యాత్ర ఈ నెల 28న వనపర్తి జిల్లా కేంద్రానికి, 29న హైదరాబాదులో పెద్ద ఎత్తున బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ బహిరంగ సభలో కార్మి కులు, కర్షకులు, రైతులు ,పేదలంతా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు మాజీ ఎంపీటీసీ జీ. బాలయ్య , శాఖ కార్యదర్శి ఎం డీ పెద్ద ఖాజా, నాయకులు దేవన్న , హ మాలీ యూనియన్ నాయకులు ఆంజనేయులు, వెంకటేష్, భీముడు, శేఖర్ పాల్గొన్నారు.

పానగల్ : వనపర్తి జిల్లా కేంద్రంలో 28న జరిగే సీపీఎం జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలని, మతోన్మాద బీజేపీని వ్యతిరేకించాలని సీపీఎం ఆధ్వర్యంలో జన చైతన్య యాత్రకు సంబంధించిన వాల్‌పోస్టర్లను పానగల్ మండలం రేమొద్దుల గ్రామంలో సీపీఎం పార్టీ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు వేణుగోపాల్ మాట్లాడుతూ మతోన్మాదం పేరుతో చిచ్చు పెడుతున్న బీజేపీ పాలనకు వ్యతిరేకంగా సీపీఎం జనచైతన్య యాత్ర భారీ ప్రదర్శన, బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా నుంచి వేలాదిమంది పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు కే వెంకటయ్య , ఎం వెంకటయ్య , భాస్కర్ గౌడ్,బుడ్డయ్య, కమలాకర్ , రాంబాబు , నరసింహ, నిరంజన్ పాల్గొన్నారు,

అవార్డు అందుకోవడంపై హర్షం

ఊట్కూర్ : నారాయణ పేట డీఆర్‌డీఓ కార్యాలయంలో జిల్లా స్థాయి నేషనల్ పంచాయితీ అవార్డు 2023 సంబంధించిన ఉత్తమ(ప్రథమ)అవార్డు వివిధ కార్యక్రమాలకు సంబంధించిన 1 క్లీన్ అండ్ గ్రీన్ 2 ఉమెన్స్ ఫ్రెండ్స్ 3 గుడ్ గవర్నెన్స్‌ల విభాగాలకు చెందిన వాటిలో ప్రథమ అవార్డును జిల్లా కలెక్టర్ కోయ హర్ష ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డు తీసుకున్న బిజ్వాం సర్పంచ్ జీ. సావిత్రమ్మను సీపీఐ ఎంఎల్ ప్రజాపంథ పార్టీఆధ్వర్యంలో ఆదివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేసి, భినం దనలు తెలిపారు.సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి మంజుల, ఎంపీటీసీ హను మమ్మ , ఉప సర్పంచ్ ఫొర్ల నరసింహ, వార్డ్ సభ్యులు,పారిశుద్ధ కార్మికులకు సీపీఐఎంఎల్ ప్రజాపంథా పార్టీ విప్లవ అభినందనలు తెలిపారు. గ్రామ పెద్దల వివిధ సంఘాల కార్యకర్తల సలహా సూచనలతో పనిచేస్తున్న బిజ్వార్ గ్రామ పంచాయతీకి భవిష్యత్‌లో గ్రామాభివృద్ధికి ప్రజాపంతా ఎల్లవేళలా సహకరిస్తుందని పేర్కొన్నారు.

ట్రాక్టర్ బోల్తా..

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణానికి ఆనుకొని ఉన్న పరమేశ్వర స్వామి చెరువులో ఆదివారం తెల్లవారుజామున మస్తీపురం గ్రామానికి చెందిన చెరుకు ట్రాక్టర్ అదుపుతప్పి చెరువులో పడిపోయింది. ట్రాక్టర్ మస్తీపురం గ్రామం నుంచి కొత్తకోట సమీపంలోని కృష్ణవేణి చక్కెర ఫ్యాక్టరీకి చెరుకు తరలిస్తున్న సందర్భంలో ఆత్మకూరు చెరువు కట్టపై ఈ సంఘటన జరిగినది. (అప్రమత్తమైన ట్రాక్టర్ డ్రైవర్ బయటకి దూకి వచ్చాడు. ఉదయం రెవెన్యూ , రక్షణ సిబ్బంది పెద్ద క్రేన్‌తో ట్రాక్టర్ ను బయటికి తీశారు. ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదని రెవెన్యూ సిబ్బంది తెలిపారు.

నీటి సమస్యను పరిష్కస్తా : వర్కటం

మాగనూర్ : తాగునీటి ఎద్దడి నివారణకు కృషి చేస్తానని వర్కటం జగన్నాథ్‌రెడ్డి అన్నారు. ఆదివారం పల్లె పల్లెకు యాత్రలో భాగంగా మాగనూరు మండలంలోని వర్క్యూర్‌లో మక్తల్ బీఆర్ఎస్ నేత వీజేఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటం జగన్నాథ్ రెడ్డి పర్యటించారు. మాగనూరు మండలం వర్కుర్ గ్రామంలో తాగునీటి సమస్యను తీర్చాలన్న గ్రామస్తులు వచ్చే నెలలో 3 లక్షల 50 వేల రూపాయలతో రెండు కిలోమీటర్ల మేర వాగు నుంచి గ్రామానికి పైప్ లైన్ వేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మండల వైస్ ఎంపీపీ దూల తిప్పయ్య, ఉప సర్పంచ్ కృష్ణయ్య, మాజీ సర్పంచ్ మారెప్ప, వార్డు సభ్యులు రాము, అశోక్, లింగప్ప, నరసింహ, గ్రామ పెద్దలు మాట్లాడుతూ తమ గ్రామంలో తాగునీటి సమస్య ఉన్నదని, వచ్చే నెలలో బీరప్ప బండారోత్సవాలు జరుగుతాయని వెంటనే నిటి సమస్యను పరిష్కరించాలని వర్కటంని కోరారు. వచ్చే నెలలో వేయిస్తానని గ్రామ ప్రజాప్రతినిధులకు గ్రామ పెద్దలకు హామీ ఇచ్చారు. దీంతో వర్కటం కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు వెంకటప్ప, చం ద్రప్ప, సాంబయ్య, వెంకటప్ప, తాయప్ప, నర్సింలు, రాము, నాగప్ప, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

- వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
- కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ
- దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి





కొత్తకోట : బీఆర్ఎస్‌తోనే తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందని, ఆంధ్ర పాలకుల పరిపాలనలో ఎడారిగా మారిన తెలంగాణ రాష్ట్రంలో పచ్చదనం నింపిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని వ్యవ సాయ శాఖ మంత్రి సిం గిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఆది వారం మండలకేంద్రం లోని బీపీఆర్ గార్డెన్‌లో దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటే శ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డారు. ఎన్నికల సమయం దగ్గరపడుతుండటంతో కేసీ ఆర్‌ను తిడితే ఓట్లు వస్తాయని, ఓట్ల కోసం ప్రతిపక్ష నా యకులు తిరుగుతున్నారన్నారు. ప్రజలందరూ జాగ్రత్త ఉండాలని కార్యకర్తలకు సూచించారు. తెలంగాణ ప్రాం తాన్ని దోచు కొని ఈ ప్రాంత ప్రజలను ముప్పు తిప్పలు పెడు తున్న రాక్ష సులైన ఆంధ్ర పాలకులను తరిమికొట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కి దక్కిందన్నారు. సింగిల్ విండో అ ధ్యక్షుడు నుంచి సీఎ స్థాయివరకు కేసీఆర్ ఎదిగా ఽన్నారు. తెలంగాణలో రెండున్నర కోట్ల జనాభా వ్యవసాయం మీద బతుకు తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 34 లక్షల మోటర్లు వ్యవసాయానికి వాడుతున్న అన్నదాతలను దృష్టి లో ఉంచుకొని ఉచిత కరెంటు అందిస్తున్నామని పేర్కొ న్నారు. రైతుబంధుతో రైతులకు ఆత్మవిశ్వాసం పెరిగిం దన్నారు. పక్క రాష్ట్రాలలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ ముఖ్యమంత్రిలు రైతులకు ఎందుకు ఉచిత కరెంటు ఇవ్వడం లేదని నిలదీశారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన త ర్వాత 1000 పాఠశాలలు ఏర్పాటు చేసి పేద విద్యార్థు లకు నాణ్య మైన విద్య అందిస్తున్నామని అన్నారు. దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఈ నియోజకవర్గంలో 47 వేల మం దికి పింఛను ఇస్తూ, 11 వేల మందికి కళ్యాణ లక్ష్మి చెక్కు లను అందించినట్లు తెలిపారు. అభివృద్ధి పనులలో ఎమ్మెల్యే ఆల మంత్రులతో పోటీ పడుతున్నారని అన్నారు. ఆంధ్ర పాలనలో ఎన్నికల అయిన తర్వాత మంత్రులు ఎమ్మెల్యేలు చుట్టుపక్కల కనిపించేవారు కాదని ఎన్నికలు వచ్చినప్పుడుమన ముందర కనిపించేవారని విమర్శించారు. సాధించిన తెలంగాణలో నియోజకవర్గంలోని అన్ని గ్రామా లలో మంత్రులు ఎమ్మెల్యేలు తిరుగుతూ అభివృద్ధి పనులు ముమ్మరంగా చేస్తున్నారని అన్నారు. మీ వెన్నంటి ఉన్న మ మ్ములను మూడోసారి కూడా ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రాకము ందు కొత్తకోట ఎలా ఉండేది.. చినుకు వాన పడితే బస్టాండు లో వర్షపు నీరు ఆగేదని అన్నారు. బస్టాండ్ ను అభివృద్ధి చేసి డ్రైనేజీ నిర్మించాలని నాడు మనమందరం ఆందోళన చేపట్టినం. నేను ఎమ్మెల్యే అయిన తర్వాత బస్టాండు ఆవరణలో సిసి రోడ్డు వేయించి చుక్క వర్షపు నీరు ఆగకుండా చేసి చూపించమని పేర్కొన్నారు. పట్టణంలో ఇరుకుగా ఉన్న రోడ్లను విశాల పరిచి అభివృద్ధి చేసి ట్రాఫిక్ సమస్యలు లేకుండా చేశామని గుర్తు చేశారు. మేము చేసిన అభివృద్ధి పనులను దృష్టిలో ఉంచుకొని మరోసారి నన్ను ఆశీర్వదించి గెలిపించాలన్నారు.అనంతరం వివిధ గ్రామా లకు సంబంధించిన 214 కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబా రక్ చెక్కులను పం పిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, మున్సిపాల్ చైర్మన్ సుకేషిని విశ్వేశ్వర్, ఎంపీపీ గుం త మౌనిక, డీసీసీబీ డైరెక్టర్ వంశీ చందర్ రెడ్డి, సీడీసీ చైర్మన్ చెన్నకేషవ రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు రావుల సురేంద్రనాథ్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, మార్కెట్ కమి టీ చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి, పామపురం సింగిల్ విండో అధ్యక్షుడు వాసుదేవ రెడ్డి, సీనియర్ నాయకులు భీమ్ రెడ్డి, బాలనారాయణ, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేడు కళ్యాణి లక్ష్మి చెక్కుల పంపిణీ

పానగల్ : మండలకేంద్రంలో సోమవారం 112 మంది లబ్ధిదా రుల కు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేస్తున్నట్లు స్థానిక తాహసీల్దార్ యేసయ్య ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొల్లాపూర్ శాసనసభ్యులు బీరం హర్షవర్ధన్ రెడ్డి హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. మండ లంలోని వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

పలు అభివృద్ధి పనులకు భూమిపూజ

మల్దకల్ : మండలం కేంద్రంలోని 8 లక్షలు వ్యయంతో సీ.సీ రోడ్డు నిర్మాణానికి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదివారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. మల్దకల్ మండలంలోని ఎద్దులగూడెం లో కమ్యూనిటీ హాల్ (ఫంక్షన్ హాల్) ఎమ్మెల్యే భూమిపూజ చేసి పనులు ప్రా రంభించారు.ఎమ్మెల్యేకి సర్పంచ్ శాలువా , పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాతనే సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో అన్ని గ్రామాలు అభివృద్ధి చెందు తు న్నాయన్నారు.వైకుంఠధామాలు,సీసీరోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు, గ్రామ పంచా యతీ భవనలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కార్యక మంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్‌గౌడ, ఎంపీపీ రాజారెడ్డి జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి , తిమ్మారెడ్డి, వైస్ ఎంపీపీ వీరన్న సర్పంచ్ యాకోబు మండల అధ్యక్షుడు వెంకటన్న, బీఆర్ఎస్ నాయకులు అజయ్, నరేందర్ మధు నా యక్, పరుశు రాముదు,నాయకులు,కార్యకర్తలుయూత్ సభ్యులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమిపూజ



ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో బస్టాండ్ ఇన్ గేట్ ఎదురుగా నూతనంగా బాబు జగ్జీవన్‌రాం విగ్రహ ప్రతిష్ఠాపనకు పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ ఆదివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన వారి చరిత్రలో నిలిచిన నాయకులు భారత మాజీ ఉప ప్రధాని , సామాజిక వేత్త బాబు జగ్జీవన్‌రాం అని కొనియాడినారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు బంగారు శ్రీనివాసులు , మాజీ ఎంపీపీ శ్రీధర్ గౌడ్ , సింగల్ విండో చైర్మన్ గాడి కృష్ణమూర్తి, కౌన్సిలర్లు పోషన్న అశ్విని కుమార్ రామకృష్ణ నాయకుడు గడ్డమీద శ్రీనివాసులు బాబు జగ్జీవన్ రాం పట్టణ అధ్య క్షులు జానకి రాములు, పాపారాయుడు, బాలమన్యం, అజపాగ లక్ష్మణ్, అంబే ద్కర్ కమిటీ సభ్యులు కిషోర్, దళిత సంఘ నాయకులు భగవంతు, కట్టెలమండి రాజు, కర్రె శ్రీను, గాలి పంపు శ్రీనివాసులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

తాడూర్ : మండలంలోని బాలన్‌పల్లి గ్రామనికి చెందిన కళాకారుదు వెల్జల నాగయ్య, పేట వెంకటయ్య , బెల్జాల మశమ్ములు వివిధ కారణాలతో అనారోగ్యం పాలైన వారిని ఆదివారం మండలంలోని బలగంపల్లి గ్రామంలో వారి ఇంటిదగ్గర పరామర్శించారు.కొద్దీ రోజులుగా పేరాలసిస్ అనారోగ్యంతో బాధపడుతున్న విశేషం తెలుసుకున్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి ఆయన్ని పరామర్శించిచారు. ఆర్థిక సహాయం అంద జేశారు.ఇక ముందు కూడా ఆదుకుంటామని చెప్పారు. కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు.అనంతరం ఎంపీపీ శ్రీదేవి మామ పర మేశ్వరుల తండ్రి మరణిం చడంతో వారి కుటుంబంకి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ పార్థీవ దేహానికి పూలమాల వేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు యాడ రమేష్ , నాయకులు తిరుపతిరెడ్డి , రాములు ,కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

బలహీన వర్గాల అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే బీరం



వీపనగండ్ల : బడుగు, బలహీన వర్గాల అభివృద్దే బీఆర్ఎస్ లక్ష్యం అని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. మండలంలోని పుల్గర్ చర్ల గ్రామంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి సర్పంచ్ ఎద్దుల అరుణ సురేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. డబ్బులతో కార్యకర్తలు బాణ సంచా లు కాలుస్తూ వీధిలగుండ వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు అనంతరం జరిగిన సభలో పలు పార్టీలకు చెందిన కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో కండవాలు పార్టీలో చేరారు ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కెసిఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిన ఆయనకి దక్కిందని కొనియాడారు కేంద్ర ప్రభుత్వము ప్రజలపై బారాలు మోపుతూ కంపెనీలకు రాయితీలు ఇస్తుందన్నారు వచ్చే ఎన్నికల్లో బిజెపిని ప్రజలు ఇంటికి సగ నమ్ముతారు అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎద్దుల అరుణ సురేందర్ రెడ్డి ఎంపీపీ కమలేశ్వరరావు వీపనగండ్ల ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, సర్పంచులు విజయ్‌కుమార్, రామేశ్వరరావు , తుంకుంట సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి , బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సత్య నారాయణ గౌడ్ నాయ కులు సర్దార్ కోటిరెడ్డి బాబు రెడ్డి మల్లయ్య కరుణా కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అదృష్టవంతులు : ఎమ్మెల్యే

ఊట్కూర్ : ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు అదృష్టవంతులని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రాం మోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని నిడుగుర్తి గ్రామ ంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో శని వారం రాత్రి నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలు పాఠశాల ప్రధానో పాధ్యా యులు లక్ష్మారెడ్డి అధ్యక్షతన అంగరంగ వైభవంగా ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చిట్టెం రామోహన్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ .. ప్రస్తు తం ప్రభుత్వ పాఠశాలలను చూస్తే చాలా సంతోషంగా ఉందని, అంకితభావం గల ఉపాధ్యా యులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా మ న పాఠశాలలు నేడు కార్పొరేట్ స్థాయి కి పోటీగా ఆకర్షణగా కొత్త రుపు దిద్దుకు న్నాయన్నారు. మన విద్యార్థులు ప్రతి సంవత్సరం ఎన్ ఎంఎంఎస్ వంటి పోటీ పరీక్షల్లో కూడా విజేతలుగా నిలవడం సంతోష కరమన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలతో ప్రతిరోజూ కనీసం ఒక గంట సమయం కేటా యించి వారితో విద్యాపరమైన విషయాలు, ఇతర విషయాలు కానీ విపులంగా చర్చించాలని అప్పుడే విద్యార్థుల్లో భయం, ఆత్మన్యూనతా దూరం అయ్యి వారిలో కొత్త ఆలో చనలు రెక్కలు తోడుగుతాయన్నారు. పీఆర్టీయూ జిల్లా కార్య దర్శి జనార్ధన్ రెడ్డి మా ట్లాడుతూ తెలంగాణ వచ్చిన తర్వాత ప్రభుత్వం మన ఊరు మన బడి కార్యక్రమం చెప్పటి పాఠశాల ఆధునీకరణకు నడుంబిగించడం హర్షణీయమన్నారు.ఈ కార్యక్ర మంలో సర్పంచ్ యశోదమ్మ, ఎంపీటీసీ వీర రాఘవ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఎం.బాల్‌రెడ్డి పాఠశాల ప్రధానో పాధ్యాయులు లక్ష్మారెడ్డి ఎస్ఎంసీ చైర్మన్లు కోట్ల నర్సింహులు, మక్బుల్ ఖాన్, పీఆ ర్టీయూ ఉట్కూర్,నారాయణా పేట అధ్యక్షులు శ్రీనివాసులు, రఘువీర్, భాస్కర్, మాజీ జెడ్పీటీసీ అరవింద్ కుమార్, ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు, విద్యార్థుల తల్లదండ్రులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

వెల్దండ : మండలంలోని కొట్ర గ్రామానికి చెందిన నాయిని అరవింద్ అనే వ్యక్తి ఆసుపత్రి ఖర్చులకోసం సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసు కున్నారు. దీంతో ఎంపీ రాములు సహకరంతో ప్రభుత్వం ద్వారా రూ. 26 వేలు మంజూరు చేసింది. ఆదివారం ఎంపీ రాములు తన నివాసంలో బాధి తునికి చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీకి బాధితకుటుంబ స భ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి జడ్పిటిసి భరత్ ప్రసాద్, కొట్ర సర్పంచ్ వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ రాములు, కరుణాకర్ రావు పాల్గొన్నారు.

ఆకలితో ఉన్నవారికి "అన్నం" పెట్టడమే సాయితత్వం

కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లా ఆస్పత్రిలో "ప్రతిరోజు" సాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో "రోగుల వెంబడి వచ్చే సహాయకులకు" నిత్యం "ఉచిత భోజన" సదుపాయం కల్పించి "ఐదు" సంవత్సరాలు పూర్తయి విజయవంతమైందని సత్యసాయి సే వా సంస్థల జిల్లా అధ్యక్షుడు శంకరయ్య తెలి పారు. ఆది వారం జి ల్లా ఆసుపత్రిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో సాయి ప్రశాంతి చారి టబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు హకీమ్ మురళి, జిల్లా సాయి సమితి కన్వీనర్ హకీం విశ్వ ప్రసాద్, ప్రముఖ గాంధీయవాది భూ దానం సుబ్బారావు, బాలకృష్ణ, ఈశ్వరయ్య, సాయి భక్తులు తది తరులు పాల్గొన్నారు.

వార్ ఫర్ వాటర్

కందనూలు : ప్రపంచ నీటి దినోత్సవం (మార్చి 22) సందర్భంగా హైదరాబాద్ నగర జలమండలి, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ లు సంయుక్తం ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్ క్లబ్ లో నిర్వహించిన జల పరిరక్షణ కవితోత్సవం కార్యక్రమంలో శ్రీ శ్రీ కళావేదిక జాతీయ సహాయ కార్యదర్శి , కవి, ఫిజిక్స్ లెక్చరర్ అరుణ్ కుమార్ పాల్గొని ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ వార్ ఫర్ వాటర్ అనే శీర్షికతో చదివిన కవితలో భవిష్యత్ తరాల కోసం భూగర్భ జలాలను బతికించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ డాక్టర్ గున్నం రాజేందర్ రెడ్డి, గాంధీ పుస్తకాల రచయిత డా క్టర్ వేణుగోపాల్, జలమండలి అధికారులు, గోపాల్, యానాల ప్రభాకర్, ఉమ్మడి రాష్ట్ర కవులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అరు ణ్ ను శాలువా, జ్ఞాపిక, ప్రశంసాపత్రం తో సన్మానించారు.

మారని తలరాతలు..!

- "ఏళ్ల నుంచి.." బొంతలతోనే గుడిసె ఏర్పాటు
- ఇబ్బందుల్లో బుడగజంగాలు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు
- తమను ఆదుకోవాలని వేడుకోలు



ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణ సమీపంలోనే బాలకష్టాపురం గ్రామం. ఈ గ్రామంలో బుడగజంగం వారు గత 40 ఏళ్ల నుంచి బొంతలతో ఇంటిని ఏర్పాటు చేసుకుని జీవనం కొనసాగిస్తున్నారు. ఈ విషయంపై' నవ తెలంగాణ' పరిశీలించి వారిని ప్రశ్నించగా పలు విషయాలు వెల్లడించారు.ఎండకు ఎండుతూ .. వానకు తడుస్తూ.. చ లికి వణుకుతూ బొంతలతో ఏర్పాటు చేసుకున్న గుడిసెల్లోనే జీవనం కొనసాగిస్తున్నాం. తమ పూర్వీకుల నుంచి ఇక్కడే దాదాపు 20 కుటుంబాలు ఇలా బొంతలతోనే గుడిసెలు ఏర్పాటు చేసుకొని జీవనం కొనసాగిస్తున్నా తమను ఎవరూ పట్టించుకో వడంలేదని వాపోయారు. ప్రభుత్వాలు మారిన, ప్రజా ప్రతినిధులు మారిన తమ తలరాతలు మారలేదని బుడగజంగం కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేశారు. తమ పూర్వీకుల నుంచి ఇక్కడే ఉంటున్నామని, తమ వృత్తి యాచక (అడు క్కోవడం) వృత్తి అని , అలాగే గొర్రెలు, మేకలు తె చ్చుకొని వా టిని పెంచి పెద్దగా చేసి విక్రయించి వచ్చిన డబ్బులతో కుటుం బాన్ని పోష స్తున్నట్లు పేర్కొన్నారు. జ్యోతిష్యం చెప్ప డం వంటివి ఉపాధి కోసం చేస్తు న్నట్లు వివరించారు. ఏది ఏమైనప్పటికి బుడగ జంగాల కుటుంబాల స్థితి గతులను పరిశీలించి ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ప్లాట్లు ఇవ్వాలి..



"దాదాపు 40 ఏళ్ల నుంచి బోంతలతో గుడిసె కట్టుకొని జీవనం కొనసా గిస్తున్నాం, బుడగ జంగాలకు ప్లాట్లు ఇవ్వాలి. తమ గుడిసె లకు దగ్గరలో నల్లగుట్ట దగ్గర ప్రభు త్వ స్థలం ఉన్నట్లు తెలిసింది. భూమిని పరి శీలించి తమకు ప్లాట్లు ఇవ్వాలి.

-పద్మమ్మ ,బాలకృష్టాపురం.

ప్రజాప్రతినిధులు పట్టించు కోవడంలేదు..



"మేము ఇదివరకు ప్రజాప్ర తినిధులు, అధికారులకు విన్నవించిన ఫలితం లేక పో యింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పం దించి బుడగజంగం కుటుంబాల పరి స్థితిని అర్థం చేసుకొని, తమను ఆదుకోవాల్సిన అవసరం ఉంది.

- కళ్లెం శ్రీనివాసులు, బాలకిష్టాపురం.

పిల్లలను చదివించలేకపోతున్నాం..



"మేము తమ పిల్లలు పెద్దగా చదివిం చలే కపోతున్నాం.. ప్రభుత్వ పాఠ శాలలో కొంతవరకు చదివిస్తున్నాం. పెద్దచదువులు చదివించలేకపోతున్నాం. తమ పిల్లలు వివిధ పనులు చేసుకొని, దుర్భరమైన జీవనం కొనసాగిస్తారు.

- చిన్న బాబాన్న(రాములు). బాలకిస్టా పురం.

పట్టించుకోలేదు..



"ఇదివరకు ప్రభుత్వ స్థలాల విష యంలో చూపించిన ఆటి స్థలం గ్రామానికి దూరంగా ఉంది. దీంతో అట్టి స్థలం భూమి అడవిలో ఉండడంతో వారు పట్టించుకో లేదు.

- తుకారాం నాయక్,
సర్పంచ్, బాలకిష్టాపురం.

నవతెలంగాణ
నాగర్‌కర్నూలు
3
సోమవారం 27 మార్చి 2023

కిరాణ షాప్‌లో చోరీ

- ఏఎస్ఐ అంజయ్య

తెలకపల్లి : కిరాణం దుకాణంలో చోరీ చేసిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానిక ఏఎస్ఐ అంజయ్య అందించిన వివరాలు ప్రకారం.. మండల కేంద్రంలోని స్థానిక నెహ్రూ చౌరస్తా సమీపంలోని సాయి కిరాణం దుకాణంలో శనివారం అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు దుకాణం తాళాలు పగలగొట్టి కౌంటర్లో ఉంచిన 25 వేల రూపాయల నగదు, ఎత్తుకెళ్లినట్లు వారు తెలిపారు. కిరాణం దుకాణం యజమాని సాయిప్రసాద్ ఆదివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ అంజయ్య తెలిపారు.

గ్రామాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే

ఊట్కూర్: ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కొత్తపల్లిలో నూతన కల్వర్టు పనులను ఆయన భూమి పూజ చేసి పనుటుల ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో తిరిగి గ్రామస్తులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి గ్రామస్తులు తీసుకుని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధి పనులు చేయడంకోసం తన వంతు కృషిచేయడం జరుగుతుందన్నారు. అనంతరం బీఆర్ఎస్ జెండాను ఆవి ష్కరించారు. పార్టీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ అరవింద్‌కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శి సాయినాథ్, బీఆర్ఎస్ మండల నాయకులు సుధాకర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మోదీ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు

కల్వకుర్తి: రాబోయే ఎన్నికలలో నరేంద్ర మోదీ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయతి విజయ్ కుమార్‌రెడ్డి అన్నారు. మండలపరిధిలోని వెంకటాపూర్‌లో ఆదివారం గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దుచేసి నరేంద్ర మోదీ హిట్లర్ తలపించారన్నారు. భారతదేశ సంపద మొత్తం కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టిన మోదీకి ఓట్లు అడిగే అర్హత లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ తాలూకా అధ్యక్షుడు అనిల్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

- సాతాపూర్ సర్పంచ్ పద్మమ్మ

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని సాతాపూర్ సర్పంచ్ పద్మమ్మ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని సాతాపూర్‌లో అంబేద్కర్ విగ్ర ఆవిష్కరణకోసం భూమి పూజ సర్పంచ్ పద్మావతమ్మ వివిధ పార్టీల నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, భూమి పూజచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంబేద్కర్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు, అడగంటిపోయినా బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాంగాల్లో సముచిత స్థానం కల్పించాలని ఉద్దేశంతో రాజ్యాంగాన్ని రాసి వారి అభ్యున్నతికి ఎంతో మేలు చేశారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట సింగిల్ విండో అధ్యక్షుడు కట్ట రాజేందర్‌గౌడ్, ఎంపీటీసీ వెంకటస్వామి, బీజేపీ నాయ కులు తిరుమలయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు మధు, గ్రామ యువకులు ప్రజలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

అయిజ : మండలంలోని సంకాపురంలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని సర్పంచ్ సుజాత, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు రాముడు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అబ్రహం, చైర్మన గట్టు తిమ్మప్ప, రాష్ట్ర యువజన నాయకులు డాపీఎం అజయ్, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబ్రహం మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ చేసిన ఎన్నో ఉద్యమాలు, పోరాటాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో రెండు సార్లు అధికారం చేపట్టి వివిధ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నేడు దేశంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, జెడ్పీటీసీలు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, అజయ్ అన్న సేవా దళం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి నోచుకోని మున్సిపాలిటీ

- డీసీసీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

అచ్చంపేట పట్టణం మున్సిపాలిటీగా మారిన తర్వాత పట్టణ ప్రజలు ఎంతో అద్భుతంగా అభివృద్ధి చెందుతుందని ఆశపడ్డారు కానీ ఈ ప్రభుత్వం రెండుసార్లు అధికారంలోకి వచ్చినా ఏమాత్రం అభివృద్ధి చెందలేదని డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సి. వంశీకృష్ణ ఆరోపించారు. ఆదివారం పట్టణంలోని ఆదివారం కాంగ్రెస్ మున్సిపాల్ కౌన్సిలర్లతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీ ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలను ఇంతవరకు నెరవేర్చలేదని, అచ్చంపేట పట్టణం మున్సిపాలిటీ అయిన తర్వాత ఏమాత్రం అభివృద్ధి చెందలేదన్నారు. పట్టణంలో ప్రధానంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం, వాటర్ ట్యాంకుల నిర్మాణం, తాగునీరు పారిశుద్య, మినీ టాంక్ బండ్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, డబల్‌బెడ్రూం ఇండ్లు, సీసీరోడ్ల నిర్మాణం, మిషన్‌భగీరథ, త్రై బజార్ నిర్వహణలతోపాటు వివిధ సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడి లాగానే ఉన్నాయని. సమస్యలు ఇంకా నేటికీ మనకండ్ల ముందు కనిపిస్తూనే ఉన్నాయని ఆరోపించారు. సోమవారం జగనన్నటువంటి బడ్జెట్ సమావేశాలలోనైనా 20వార్డులలో నెలకొన్న సమస్యలపై దృష్టిపెట్టి పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ కౌన్సిలర్లు గౌరీశంకర్, సునీత, నూరిబేగం, చిట్టెమ్మ, మధునాగుల సంధ్య, కాంగ్రెస్ అధ్యక్షుడు రఘురాం, సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ పిల్లి హరిచంద్ర, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వై శ్రీనివాసులు, ఐఎన్‌టీయూసీ తాలూకా అధ్యక్షుడు మహబూబ్ అలీ, పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్ పరీక్ష ఫలితాలు విడుదల

నారాయణపేట టౌన్: ఫిబ్రవరి నెలలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన పూసల్ పహాడ్ టాలెంట్ టెస్ట్ పరీక్ష ఫలితాలు ఆదివారము డిఈ ఓ కార్యాలయం ముందు నిర్వాహకులు షేర్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అకాడమిక్ మానిటరింగ్ అధికారి విద్యాసాగర్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు 10వ తరగతి నుండి పోటీ తత్వాన్ని అలవర్చే ఉద్దేశంతో ఇలాంటి టాలెంట్ టెస్టులు నిర్వహించడం ఎంతో ఉపయోగకరమని అన్నారు. 20 సంవత్సరాల నుండి నిరంతరముగా టాలెంట్ టెస్టులు నిర్వహిస్తున్న నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. జిల్లాస్థాయిలో టాప్ 20 విజేతలను ప్రతి పాఠశాలలో టాపర్ ను ప్రకటించినట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో టాప్ త్రీ విద్యార్థులు 115 కృష్ణవేణి టాలెంట్ స్కూల్ మక్తల్, సకినా ఫాతిమా 110 లిటిల్ స్టార్ లిటిల్ స్టార్ హై స్కూల్ పేట, అక్షయ 109 రవితేజ హైస్కూల్ పేటలకు నగదు బహుమతులు రు.2,500/-,1000/- విద్యార్థులకు బహుమతులను బుధవారం జిల్లా కేంద్రంలో అందజేస్తున్నట్లు నిర్వాహకులు షేర్ కృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉట్కూరు మండల నోడల్ అధికారి సురేష్‌కుమార్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నాగార్జునరెడ్డి, బసిరెడ్డి, ఉపాధ్యాయులు తిరుపత య్య, శ్రీనివాస్ రెడ్డి, గురునాథ్ రెడ్డి, కురుమయ్య, శ్రీనాథ చారి ,శ్రీనివాస్ విశ్వేశ్వర్ ,నరసింహ, వెంకట్ రెడ్డి ,ప్రవీణ్, కృష్ణ రెడ్డి పాల్గొన్నారు.

అభాగ్యుల తరపున ప్రశ్నించే గొంతులమవుదాం

- గొంగళ్ల రంజిత్ కుమార్

మల్దకల్/ధరూర్: మండలంలోని గొంగళ్ల రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో పదోరోజు కొనసాగిన నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్ర ఆదివారం మండలంలోని పూడూరు నుండి, ఎర్రవల్లి, వీరాపురం, జమ్మిచేడు గ్రామం వరకు కొనసాగింది. మధ్యాహ్నం భోజనం విరామం తర్వాత సాయంత్రం గద్వాల జిల్లా కేంద్రం మీదుగా పాత బస్టాండ్ నుండి శెట్టి ఆత్మకూరు వరకు పాదయాత్ర చేరుకుంది. అలాగే నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్రలో భాగంగా ఎర్రవల్లి గ్రామ సమీపంలో ఇటుక బట్టి కూలీలతో రంజిత్ కుమార్ వారితో మాట్లాడుతూ వారితోపాటు కాసేపు ఇటుకలను తయారు చేశారు. వీరాపురం గ్రామానికి విచ్చేసిన సందర్భంగా గొంగళ్ల రంజిత్ కుమార్ గారికి గ్రామస్తులు, మహిళామణులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ పాదయాత్రలో మార్లబీడు, ఆరగిద్ద ఇతర గ్రామల ప్రజలు పాల్గొని నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా గొంగళ్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేదవర్గాలను చైతన్యం చేయడానికి నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్ర గ్రామ గ్రామాన ప్రజలను ఐక్యమత్యం చేయడానికి నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకగా ముందుండి పోరాటం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు,శ్రీనివాస్,ఎర్ర శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి లవన్న, వీరేష్, నాగేష్, అవనిశ్రీ, వామన్ పల్లి, రంగస్వామి, పరుషరాముడు, ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు, ఉపాధ్యక్షుడు మునెప్ప, ఆంజనేయులు, అంజి, భీమన్‌గౌడ్, ఏసు, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.



జన చైతన్య బస్సుయాత్రను జయప్రదం చేయండి



- సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు

నవ తెలంగాణ -కందనూలు/బిజినేపల్లి

సీపీఎం జన చైతన్య బస్సుయాత్ర నాగర్‌కర్నూల్ జిల్లాలో నేడు ప్రవేశించనున్నదని బస్సు యాత్రను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీపీఎం జన చైతన్య బస్సుయాత్ర కొనసాగుతుందని, 28న జిల్లా కేంద్రంలో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా ప్రజానికం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాజిక అంశాలను రాజ్యాంగాన్ని అణగదొక్కే ప్రయత్నం బీజేపీ చేస్తున్నదని మతోన్మాదం పేరుతో రాజ్యాన్ని పరిపాలించాలని చూస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక కర్షక విధానాలను నిరంతరం అమలు చేస్తున్నదని మోదీ ప్రభుత్వంలో అవినీతి పెరిగిపోయిందన్నారు. అదేవిధంగా ఈ జన చైతన్య బస్సుయాత్ర సందర్భంగా బిజినపల్లిలో 28న సాయంత్రం నాలుగు గంటలకు బస్టాండ్ సెంటర్లో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఈ బహిరంగ సభకు సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు విజ్జు కృష్ణన్ బస్సు యాత్ర నాయకులు జాన్‌వెస్లీ, ఎమ్మెల్యే మర్రిజనార్ధన్‌రెడ్డి పాల్గొంటున్నారని అన్నారు. ప్రజల అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగాబీజేపీ మతోన్మాద కార్పొరేట్ విధానాలను వ్యతిరే కిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న బస్సు యాత్రను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందికొండ గీత పిలుపునిచ్చారు. ఈ నెల 17 నుంచి 29 వరకు జరిగే జన చైతన్య బస్సు యాత్రల గోడపత్రికలను ఆదివారం మంతటి మల్కాపూర్‌లో గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 28న, నిర్వ హించే బహిరంగకు కేంద్ర కమిటీ సభ్యుల విజ్జు కృష్ణన్ హాజరవుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి కోళ్ల శివ, ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందికొండ గీత, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కాశన్న సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రామయ్య సీపీఎం మండల కార్యదర్శి అశోక్, నాగరాజుగౌడ్, కవిత, బాలరాజ్, లింగం, సందీప్, వెంకటయ్య శ్రీనివాస్ పాల్గొన్నారు

ధరూర్ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనచైతన్య బస్సుయాత్ర ఈనెల 27న సాయంత్రం గద్వాలకు చేరుకుంటుందని, ఈ సందర్భంగా పాతబస్టాండు సెంటర్లో సాయంత్రం ఐదున్నర గంటలకు బహిరంగ సభ నిర్వహించనున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి తెలిపారు. సభకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. యాత్ర బృందంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు జాన్ వెస్లీ, చుక్కా రాములు, తీగల సాగర్, రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎంపీ రమణ, ఆర్ వెంకటరాములు, రమ ఉంటారని తెలిపారు.

నారాయణపేట టౌన్ : సీపీఎం జన చైతన్య బస్సుయాత్ర పేట జిల్లాలో నేడు ప్రవేశించనున్నదని బస్సుయాత్రను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జి.వెంకట్రామా రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీపీఎం జన చైతన్య బస్సు యాత్ర కొనసాగుతుందని, 27న సోమవారం జిల్లా కేంద్రంలో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్షేమం మతసామరస్యం ప్రజాస్వామ్యం సామాజిక న్యాయంకోసం పోరాడాలని బీజేపీ మతోన్మాద కార్పోరేట్ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్యంగా నిలవాలని సీపీఎం జన చైతన్య బస్సు యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ బస్సుయాత్రం మహబూబ్‌నగర్ మీదుగా కోయిలకొండ, కోటకొండ, బొమ్మన్‌పాడు, కంసాన్‌పల్లి, వత్తుగుండ్ల, క్యాతన్‌పల్లి, దామరగిద్ద నుంచి నారాయణపేట జిల్లా కేంద్రంలోకి మధ్యాహ్నం 12గంటలకు రానున్నట్లు తెలిపారు. బస్సు యాత్రలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు జాన్‌వెస్లీ, చుక్క రాములు, టి. సాగర్, సీపీఎం రాష్ట్ర నాయకులు ఎస్ రమ, ఆర్. వెంకట్రాములు, ఎం.వీ రమణ పాల్గొంటున్నారన్నారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి బలరాం, ఉడుమల గిద్ద గోపాల్, నరహరి తదితరులు పాల్గొన్నారు.

ఉండవల్లి: జన చైతన్య బస్సు యాత్రను జయప్రదం చేయాలని సీపీఎం నాయకులు వెంక టేశ్వర్లు అన్నారు. ఆదివారం మండలంలోని ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీపీఎం రాష్ట్ర నాయకుల మేరకు గద్వాల్‌లో సోమవారం భారీ బహిరంగ సభ ఏ ర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు భారీగా తరలి రావాలని వారు పిలుపునిచ్చారు. బీజేపీ మతోన్మాద కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్యంగా నిలవాలని సీపీఎం జన చైతన్య బస్సు యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివిధ ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

కొల్లాపూర్ : పట్టణంలోని కేఎల్ఐ గెస్ట్ హౌస్‌లో సీపీఎం జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలని రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఎండీ సలీం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మోదీ, అమిత్‌షాల నేతృత్వంలో కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు కట్టబెడుతూ ప్రజలపై పెనుభారాలను మోపుతున్నారని అన్నారు. 2014లో ఉన్న నాలుగు వందల పది రూపాయలు ఉన్న సిలిండర్ ధరను నేటికీ 1150 రూపాయలకు చేరిందన్నారు. ప్రభుత్వ రంగాన్ని కార్పొరేట్లను అమ్మేస్తున్నారని అన్నారు. భూములను మార్కెట్లను పరిశ్రమలను ఉపాధి కల్పించే రంగాలను పూర్తిగా ప్రైవేటీకరణ చేస్తున్నారని వారు అన్నారు బీజేపీ మతోన్మాద కార్పొరేట్ విధానాలను వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా బస్సుయాత్రలను నిర్వహించి ప్రజలను చైతన్యపరుస్తున్నామన్నారు.ఈ నెల 28న నాగర్కర్నూల్ పట్టణంలో బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ సభకు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం తారా సింగ్, డివిజన్ కార్యదర్శి రామకృష్ణ, బీఎస్పీ మండల ఉపాధ్యక్షులు దాసు, తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి బాల పీర్, సిఐటియు మండల నాయకులు ముంతాజ్ అలీ, గిరిజన సంఘం నాయకులు చంద్రనాయక్, కెవిపిఎస్ మండల కార్యదర్శి బత్తిని రాజు, వెంకటస్వామి, రమేష్, రాజు, భరత్, కిరణ్, నరేందర్ పాల్గొన్నారు.



నారాయణపేట టౌన్‌లో..



డీలర్ మృతి

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని పెద్దకర్పాముల గ్రామానికి చెందిన రేషన్ షాప్ డీలర్ రాగే శరత్ బాబు అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మండల రేషన్ డీలర్ల సంఘం వారు ఆదివారం ఆయన ఇంటికి వెళ్లి పార్థిక దేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాధితకు టుం బానికి రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మం డల రేషన్‌షాప్ డీలర్ల సంఘం అధ్యక్షుడు జనంపల్లి కర్నాకర్, ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, కో-శాధికారి వెంకటరమ ఐమ్మ రామన్‌గౌడ్, కార్యదర్శి సలీమా బేగం మహమూద్, పరుశరాములు పాల్గొన్నారు.

అమ్మ పాద పూజాకు అపూర్వ స్పందన..

వెల్దండ: మండల కేంద్రంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవరణలో నిర్వహించిన అమ్మ పాద పూజా కార్యక్రమానికి అపూర్వ స్పందన లభించింది. అమ్మ పాద పూజా కార్యక్రమాన్ని మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి హజరై ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, తలకొండపల్లి ఎంఎంపీ నిర్మల శ్రీశైలంగౌడ్, వెల్దండ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్య వైశ్య మహసభ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణలతో కలిసి జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభం చేశారు. అనంతరం తలకొండపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్‌తో పాటు పెద్ద ఎత్తున హాజరైన ప్రజలు అమ్మపాద పూజాలో భాగంగా వారి వారి తల్లులకు పాద పూజాచేసి తల్లుల నుండి ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు తల్లి గొప్పతనం ఎనలేనిది పేర్కొన్నారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన ప్రజాప్రతినిధులకు, నాయకులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అమ్మ పాద పూజా కార్యక్రమం చేసిన ఉపల వెంకటేష్‌ను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల చరిటబుల్ ట్రస్ట్ నాయకులు పూరి రమేష్, బుచ్చి బాబు, రాఘవేందర్, సంతోష్, కళాకారుడు చితరంజన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.



భక్తి శ్రద్ధలతో వెంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం

- స్వామివారి కల్యాణ ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు మర్రి, లక్ష్మారెడ్డి

తిమ్మాజీపేట: మండలంలోని అవంచలో ఆదివారం శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణోత్సవానికి జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, శ్వేతాలక్ష్మారెడ్డి దంపతులు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి దంపతులకు పూజారులు పూర్ణకుంభంతో మేళతాళాలతో స్వాగతం పలికారు. అవంచలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తనసొంత డబ్బులతో గ్రామంలో స్వామివారి ఆలయాన్ని సుందరంగా నిర్మించారు. ఆలయం నిర్మించి ఏడాది పూర్తికావడంతో ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా నాలుగు రోజులపాటు ఈనెల 24 నుండి 27 వరకు గ్రామంలోని ఆలయంలో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. మూడోరోజు ఆదివారం శ్రీ వెంకటేశ్వర స్వామిఆలయ మండపంలో స్వామివారి కల్యాణోత్స వానికి ప్రత్యేక మండపం ఏర్పాటు చేశారు. మండపంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆయనకు ఇరువైపులా లక్ష్మీదేవి శ్రీదేవి ప్రతిమలను ప్రతిష్ఠించారు. స్వామివారి కల్యాణోత్సవానికి లక్ష్మారెడ్డి దంపతులు పట్టు వస్త్రాలు తలంబ్రాలు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు పట్టు వస్త్రాలు తీసుకొచ్చిన ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం పూజారులు వంశీ, కేశవాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, నాగకర్నూల్ ఎమ్మెల్యే మర్రిజనార్ధన్‌రెడ్డిలు ఆకాంక్షించారు. స్వామివారి కల్యాణోత్సవ కార్యక్రమానికి హాజరైన ఇద్దరు ఎమ్మెల్యేలు భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. గ్రామంలో భక్తుల కోసమే ఆలయాన్ని నిర్మించడం జరిగిందని భక్తులు తరచూ ఆలయానికి వచ్చి స్వామివారి దర్శనం చేసుకోవచ్చు అన్నారు. ఈ ఏడాది స్వామివారి ఆశీస్సులతో పాడిపంటలు సమృద్ధిగా పండి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యేలు ఆకాంక్షించారు. స్వామివారి కల్యాణో త్సవానికి స్థానికులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఈ కల్యాణోత్సవంలోఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి వైస్ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు వేణుగోపాల్ గౌడ్, బీజేపీ జిల్లా నాయకులు కొండా నాగేష్, సర్పంచ్ అజయ్, ఎంపిటిసి శారద తదితరులు పాల్గొన్నారు.



మతోన్మాద శక్తులను తరిమి కొట్టాల్సిన సమయం ఆసన్నమైంది

నవతెలంగాణ- కల్వకుర్తి

కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టి ఓట్లు పొందుతున్న మతోన్మాద శక్తులను దేశం నుంచి తరిమి కొట్టాల్సిన సమయం ఆసన్నమైందని మున్సిపల్ చైర్మన్ సత్యం అన్నారు. ఆదివారం సీపీఎం ఆధ్వర్యంలో పట్టణంలోని యూటీఎఫ్ కార్యాలయంలో జనచైతన్యయాత్రకు సంబంధించి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ పార్టీల ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మా ట్లాడుతూ.. దేశంలో నరేంద్ర మోదీ అరాచకాలు రోజురోజుకు పెరిగిపో తున్నాయన్నారు. ప్రతిపక్షాలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా నాయకులు ఆంజనేయులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి, టీడీపీ జిల్లా నాయకులు బ్రహ్మం, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా నాయకులు దేవీలాల్, బీసీ సంఘం నాయకులు గోపాల్, సీపీఎం సీనియర్ నాయకులు ఏపీ మల్లయ్య వైస్ చైర్మన్ షాహిద్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

కొనసాగుతున్న టీడీపీ ఇంటింటి ప్రచారం

పెద్దకొత్తపల్లి : కొల్లాపూర్ నియోజక వర్గంలోని మల్లేశ్వరం, మాధవ స్వామి నగర్, మంచాలకట్ట గ్రామాల్లో ఆదివారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశానుసారం తెలుగుదేశం ఇంటింటి ప్రచారకార్యక్రమాన్ని ఆదివారం నియోజకవర్గ ఇన్చార్జి పగడాల శ్రీనివాసులు కార్యకర్తలతో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన తర్వాతనే ప్రతి మనిషికి రాజకీయ చైతన్యం తెచ్చిందని, మండల వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజల సమస్యలను వెంటనే తీర్చుకోవడానికి అనుకూలంగా చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని ,అందుకే ఇంటింటి ప్రచారానికి వెళితే ప్రజలు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, ప్రజలు నీరాంజనాలు పలుకుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రామస్వామి యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు రామకృష్ణ, పెద్దకొత్తపల్లి మండల అధ్యక్షుడు మైబూస్, లింగస్వామి, మాజీ కొల్లాపూర్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు సుధాకర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్ : రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆదేశాల మేరకు పదర మండలంలో ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ పి మోపతయ్య తెలిపారు. ఆదివారం పదర మండలంలో ఇంటికి టీడీపీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటి ఇంటికి తిరుగుతూ తెలుగుదేశం హయాంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తెలియజేస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. 50 మంది యువకులు, మహిళ మణులు స్వచ్ఛందంగా పార్టీ సభ్యత్వం స్వీకరించారని మోపతయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు బొడ్డు రాజయ్య, వెంకటరమణ, ఆర్.కాశన్న, మల్లేష్ ముదిరాజ్, సీనయ్యగౌడ్, యాదయ్య గుప్తా, జోగు అంజయ్య, శ్రీనివాసులు, పరపటి అంజి, వెంకటయ్య, కుమార్, పరమేష్, నిరంజన్, బాబు పాల్గొన్నారు.

నీటి శుద్ధి యంత్రం ప్రారంభం

వెల్దండ: మండల పరిధిలోని రాచూర్ తండాలో అజూర్ పవర్ కంపెనీ వారి ఆధ్వర్యంలో దాదాపు రూ. 5 లక్షల విలువచేసే నీటి శుద్ధి యంత్రాలను ఆదివారం కంపెనీ ప్రతినిధులు, తిమ్మినోనిపల్లి సర్పంచ్ రామచంద్ర రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు హరికిషన్‌నాయక్‌లు గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామస్తులకు శుద్ధ నీటిని అందించేందుకు కంపెనీ ప్రతినిధులను సంప్రదించి నీటి శుద్ధి యంత్రం ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు , గోపాల్‌నాయక్, రాంజీ నాయక్ , పర్శ నాయక్ , బాషా నాయక్, హర్యనాయక్, సోమ్లా నాయక్ , పత్య నాయక్ , రేద్య నాయక్ , దేవులా నాయక్‌పాల్గొన్నారు.

గోదారిత పకృతి వ్యవసాయంపై శిక్షణ

తిమ్మాజీపేట : మండలంలోని అప్పాజీపల్లిలో ఆదివారం గో ఆధారిత ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ శిబిరాన్ని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సేవ్ సంస్థ వ్యవస్థాపకులు విజయరామ్ వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశీ విత్తనాలు వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. పొలంలో చెరువు, బావి అవసరమని వాన నీటిని సేకరించాలన్నారు. దేశి ఆవు ఒక ఆర్థిక, ఆరోగ్య, ఆధ్యాత్మిక వనరులని తెలిపారు. అలాగే వరి పొలంలో గట్లు వెడల్పు చేసుకుని అంతర్గత పంటల అధిక ఆదాయ ప్రణాళికలు వివరించారు. సర్పంచ్ తిరుపతమ్మ దేవస్థాన కమిటీ సభ్యులు రామచంద్రారెడ్డి, రైతులు రమేష్, శేఖర్‌రెడ్డి రైతులు హాజరయ్యారు.

రాయికోడ్‌లో పల్లె దవాఖాన ప్రారంభం

నర్వ: ఈనెల 28న మండల పరిధిలోని రాయికోడులో నిర్మించిన పల్లె దవాఖానాను ప్రారంభించడం జరుగుతుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే చిట్టెం హాజరై ప్రారంభించారు. అదేవిధంగా మండలపరిధిలోని జక్లేర్ ఆరిఫ్ ఫంక్షన్‌హా ల్‌లో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన సమావేశాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం మూడు గంటలకు మండలలోని పలు గ్రామాలర్లో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ జరుగుతుందన్నారు. మండల ప్రజా ప్రతినిధులు, మండల పార్టీ నాయకులు, నాయకులు కార్యకర్తలు పాల్గొనాలన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ధరూర్: జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చైత్ర సిద్ధాంతం తెలుగు క్యాలెండర్ ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, వ్యవసాయ మార్కెట్‌యార్డ్ చైర్మన్ శ్రీధర్‌గౌడ్, జెడ్పీటీసీలు రాజశేఖర్, ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు భగీరథ వంశీ, నర్సింహులు పాల్గొన్నారు.

పాలెంలో రాష్ట్రస్థాయి కవి సమ్మేళనం



నవతెలంగాణ- బిజినాపల్లి

మండలం పాలెంలో శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థాపించి 60 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వజ్రోత్సవం, తెలుగు భా షా చైతన్య సమితి దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్ అధ్యక్షతన రాష్ట్రస్థాయి కవి సమ్మేళన కార్యక మాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రముఖ కవి, పండితులు, పరిశో ధకులు కీ.శే.కపిలవాయి లింగమూర్తి జయంతి ఉగాది పురస్కారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ నందిని సిధారెడ్డి, తెలుగు భాషా చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షు డు బడేసాబ్,విశ్రాంత జిల్లా విద్యాధికారి శివార్చక విజయ్ కుమార్ హాజరయ్యారు. కార్యక్రమాన్ని ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ప్రముఖ కవి కీ.శే కపిలవాయి లింగమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ రాష్ట్ర స్థాయి కవి సమ్మేళనం లో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 110 మంది కవులు తమ కవితా రచనలను వినిపించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్ మాట్లాడుతూ ఈ ప్రాంతానికంట ఉన్నత విద్యను అందించింది పాలెం కళాశాలనే అని అన్నారు. ప్రపంచ స్థాయి ఎక్కడ చదివిన వారు ప్రపంచ స్థాయిలో సేవలందిస్తున్నారని కొనియాడారు. కవులు బడే సాబ్, దేవదానందం, వీరబ్రహ్మేంద్ర చారి, శివ రాజ్యలింగం ప్రముఖ కవులు, కళాశాల సిపిడిసి సభ్యులు గాడి సురేందర్, కృష్ణయ్య, కళాశాల అధ్యాపకులు నాగరాజు, రాధ కుమారి, స్వప్న, సుష్మ,నాగలింగం, శివ, రామకృష్ణ, రవికుమార్, రమేష్, కురుమయ్య, ఆలయట్రస్ట్‌సభ్యులు సొప్పరి బాల స్వామి పాల్గొన్నారు.